# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 14 జూలై 2025


ప్రభుత్వం అందించే

## సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు చేరాలి...

### స్వగ్రామంలో ప్రజాదర్బార్‌లో మంత్రి మండిపల్లి

చిన్నమండెం జూలై 13 ప్రభాత వార్త:



ఆదివారం ఉదయం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లిలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు.



ఆషాడమాసం ఉత్సవం లోభాగంగా: ఈరోజు అలంకరణ ఓం శ్రీ కనక దుర్గాదేవి నమః శ్రీ కనకదుర్గాదేవి ఆలయం బద్వేల్

# అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ

- జీయో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్‌కు సిఫార్సు
- 48గంటల పాటు ప్రాజెక్టుపై సమగ్ర విశ్లేషణ
- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన నిపుణులు
- ప్రభుత్వ అనుమతితో త్వరలో ప్రాజెక్టు పునర్నిర్మాణం..సీఈ శ్రీరామ చంద్రమూర్తి
- సీఎం ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన పనులు..జగన్‌మోహన్ రెడ్డి



ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు

రాజంపేట, జూలై 13, ప్రభాతవార్త:

భారీ వరదలతో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం నిర్మాణం తర్వాత ప్రాజెక్టును పునర్నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జల వనరుల శాఖ నిపుణుల కమిటీ ఆదివారం పరిశీలించింది. క్షేత్ర స్థాయిలో అనువనువు తనిఖీ చేశారు. ప్రాజెక్టు పునర్నిర్మాణానికి అవసరం అయిన అన్ని వివరాలను సేకరించారు. ప్రాజెక్టు వద్ద స్పిల్ వే గేట్లు, ఎర్త్ డ్యాం కొట్టుకుపోయిన ప్రాంతం, ప్రాజెక్టు స్పిల్ వే కింది భాగం, రెండు గ్యాలరీలు, కాంక్రీట్ డ్యాం లేదా రాక్ ఫిల్ డ్యాం నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడితే ప్రాజెక్టు కుడివైపున ఉన్న కొండ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీలోని డిజైన్స్ నిపుణుడు, పోలవరం చీఫ్ ఇంజనీర్ రమేష్‌కుమార్, హైడ్రో మెకానికల్ నిపుణుడు కే.సత్యనారాయణ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా విశ్రాంతర జియాలజిస్ట్ ఎం.రాజు, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, కడప చీఫ్ ఇంజనీర్ శ్రీరామ చంద్రమూర్తి పాల్గొన్నారు. కాగా శనివారం ఉదయం వచ్చిన నిపుణులు ఇప్పటివరకు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పరిశీలించారు. గతంలో జరిగిన సంఘటనల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి పంపిన రెండు డిజైన్‌లను పరిశీలించారు. కేంద్ర జల సంఘం రాష్ట్ర జల వనరుల శాఖకు సిఫార్సు చేసిన నీటి నిల్వ సామర్థ్యంకు సంబంధించిన సర్క్యులర్‌ను పరిశీలించారు. 8.23లక్షల ఔట్ ఫ్లో సామర్థ్యంతో ప్రాజెక్టును నిర్మించాలని సీడబ్ల్యుసి సూచించిన విశయాన్ని నిపుణులకు తెలియజేశారు. ప్రభుత్వానికి పరిశీలన కోసం పంపిన రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం గురించి లేదంటే పూర్తి కాంక్రీట్ డ్యాం గురించి కనుక్కున్నారు. ప్రాజెక్టు టెండర్‌లు పిలిచిన తర్వాత ఇన్వెస్టిగేషన్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మొదటి రోజు ప్రాజెక్టుకు సంబంధించిన పేపర్‌వర్క్‌ను పరిశీలించగా రెండో రోజు డ్యాంను పరిశీలించారు. నాలుగేళ్ల క్రితం వచ్చిన భారీ వరదల వల్ల ఎర్త్ డ్యాం



అన్నమయ్య ప్రాజెక్టు గేట్లను పరిశీలిస్తున్న నిపుణుల బృందం

కొట్టుకుపోయిన నాటి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. నిపుణుల కమిటీ చర్చల్లో ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ప్రప్రథమంగా జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టాల్సిన ఆవశ్యకతను స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నివేదిక వచ్చే లోపు ప్రభుత్వానికి నిపుణుల కమిటీ తమ సిఫార్సులను సిద్ధం చేసే అవసరం ఉంది. ప్రాజెక్టును నిపుణులతో కలిసి పరిశీలించిన అనంతరం కడప చీఫ్ ఇంజనీర్ శ్రీరామ చంద్రమర్తి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే పునర్నిర్మాణ పనులు చేపడుతాం అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని నిపుణుల కమిటీకి అందజేశాం అన్నారు. నిపుణుల కమిటి క్షున్నంగా పరిశీలించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం ఎలా చేపట్టాలన్నది నిపుణుల కమిటీ సిఫార్సు చేస్తుందన్నారు. త్వరలోనే ప్రాజెక్టు పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు నిపుణుల కమిటీని కలిశారు. కమిటీలోని ఇంజనీర్లతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతాయన్నారు. సీఎం ఆదేశాలతో నిపుణుల కమిటీ వచ్చిందన్నారు. నిపుణుల కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందిన వెంటనే పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రాజెక్టు ఎలా నిర్మించాలో ప్రాజెక్టు ఎలా కడితే బాగుటుందనేది నిపుణుల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. సీఎం నిర్ణయం వల్ల నిపుణుల కమిటీ ప్రాజెక్టును పరిశీలించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



అన్నమయ్య ప్రాజెక్టు ఇంజనీర్లతో మాట్లాడుతున్న నిపుణుల కమిటీ చీఫ్ ఇంజనీర్లు

## బోనాల విందు కార్యక్రమం కోసం బోరెడ్డిగారిపల్లెలో స్థలాన్ని పరిశీలించిన మంత్రి మండిపల్లి

చిన్నమండెం జూలై 13 ప్రభాతవార్త:

ఆదివారం చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండు గ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఇచ్చే విందు కార్యక్రమం కోసం స్థలమును పరిశీలించి జాగ్రత్తలు చెప్పి వచ్చే నాయకులకు వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు.



## తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన : మంత్రి





కాశినాయన జూలై 13 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో ఒక తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన రాష్ట్రానికి చేకూరుతుందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని బాలయ్యపల్లె గ్రామానికి మంత్రి గొట్టిపాటి రవి, టిడిపి మండల నాయకులు తాలూకా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలను సుపరిపాలన గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా మంత్రి గొట్టిపాటి రవి తాలూకా ఇన్చార్జి రితీష్ రెడ్డిలు మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అలాగే దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో సుమారు 2006 ఒక కోట్ల బడ్జెట్ కేటాయించిందని అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నామని 24 అన్న క్యాంటీన్లను పునరుద్ధరణ చేసామని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల క్రింద వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు దివ్యాంగులకు కృషి వ్యాధిగ్రస్తులకు 6000 రూపాయలు కిడ్నీ కాలేయం తలసిమియా బాధితులకు పదివేల రూపాయలు పూర్తి వైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలు వంతెన మొత్తం 65 లక్షలు కోట్ల రూపాయలు లబ్ధిదారులకు ఇస్తున్నామని అన్నారు అదేవిధంగా రైతు సంక్షేమం వరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించామన్నారు నిరుద్యోగ యువతకు డీఎస్సీ, పోలీస్ శాఖలు లో 16,347 పోస్టులు నియామకాలు చేపట్టామన్నారు అదేవిధంగా పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగ కల్పనకు ఒప్పందాలు జరిగాయన్నారు. అదేవిధంగా నిరుద్యోగుల కోసం రాష్ట్రంలో హెచ్సిఎల్ డైకిన్ ఎల్జీ టిసిఎస్ గూగుల్ తదితర కంపెనీలను రాష్ట్రానికి తెచ్చామని ,ముందు ముందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారన్నారు .అవే కాకుండా ఎస్సీ వర్గీకరణ చేపట్టామన్నారు బీసీ సంక్షేమం సంక్షేమం క్రింద 2025,2026 సంవత్సరానికి గాను 47,456 కోట్లు కేటాయించామని, గుంతలు లేని రోడ్లు కొరకు 86 కోట్లు వ్యయం చేసామని జాతీయ రహదారుల విస్తరణ కొరకు 78,295 కోట్లతో పనులు చేపడుతున్నామని గుంతలు లేని రహిత రోడ్లే లక్ష్యంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు .రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మహిళా సంక్షేమం డ్రాక్రా మహిళలకు 28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని 13 శాతం నుండి 11 శాతానికి వడ్డీ తగ్గించి శ్రీనిధి ద్వారా 4500 కోట్ల రుణాలు కేటాయించామన్నారు .సురక్షిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు రౌడీ షీటర్లు స్మగ్లర్ల పై కఠిన చర్యలు గంజాయి డ్రగ్స్ నేరాలపై ఉక్కు పాదం మోపేందుకు ఒక కమిటీని నిర్ణయించామని వారు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ కూడా చేపట్టామని ఆయన అన్నారు ఇప్పటికైనా వైయస్సార్సీపి పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలు చేపడుతున్న మంచి కార్యక్రమాలను చూసి ఓర్వలేక పార్టీపై బురద చల్లుతున్నారన్నారు. ఇవన్నీ చేసినవి వారికి కంటికి కనిపిం చని వారు పేర్కొన్నారు నిజాలు ఇప్పటికైనా వైయస్సార్సీపి నాయకులు తెలుసుకోవాలని ముందు ముందు కూడా తెలుసుకోవాలని టిడిపి ప్రభుత్వం ఇక 20 సంవత్సరాలు ఉంటుందని కంచుకోటగా ఉన్న టిడిపిని ఎవరు ఏమి చేసుకోలేరన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు రవీంద్రారెడ్డి పాపిరెడ్డి కృష్ణయ్య పోరుమామిళ్ల డీసీసీ బ్యాంకు మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ కల్లూరు కృష్ణారెడ్డి టిడిపి నాయకులు రమణయ్య సుబ్బయ్య భారీ సంఖ్యలో టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నిలకడగా టమోటా ధరలు

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :

గత పదిరోజులుగా టమోటా ధరలు నిలకడగా ఉంటున్నాయి. ఆదివారం మార్కెట్‌యార్డులో మొదటిరకం పదికిలోల టమోటా బాక్స్ రూ.300నుంచి 320ల వరకు ధర పలికాయి. కిలో టమోటా గరిష్టంగా రూ.32లు ధర పలికింది. 964 మెట్రిక్ టన్నుల టమోటాలు మార్కెట్‌కు వచ్చాయి. ధరలు నిలకడగా ఉండడంతో రైతులకు కాస్త ఊరట కలుగుతోంది. ఇదే ధరలు కొనసాగితే కూడా టమోటాకు గిట్టుబాటు లభిస్తుందని రైతులు చెబుతున్నారు. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టపోయిన రైతాంగానికి ఈ ధరలు కాస్త ఆనందాన్ని ఇస్తున్నాయి. మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు వ్యాపార లావాదేవీలకు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి టమోటాలు మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిస్సా, కేరళ,కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి.



మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

## నేడు కురబలకోటలో మంత్రుల పర్యటన

కురబలకోట, జులై 13 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలో సోమవారం రాష్ట్ర మంత్రులు రవాణాశాఖా మంత్రి మండ్రిపల్లి రామ్రప్రసాద్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిలు పర్యటించనున్నట్లు ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. వారు మండలంలో అంగళ్ళు, ముదివేడుక్రాస్, దాదంవారిపల్లె, పంచాయితీల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మొదట కడప క్రాస్ పంచాయితీ ఒంటిళ్ళు తూర్పు హరిజనవాడలోని ఆర్డీఎస్ రూ.30లక్షల నిధులను ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం, ముదివేడులోని కస్తూరిబా గాంధీ పాఠశాల భవన నిర్మాణం రూ.10లక్షలు, దాదంవారిపల్లె పంచాయితీలో రూ.10లక్షలు, ఎన్ఆర్‌జిఎస్ నిధులతో నిర్మించిన సిసిరోడ్డు, గొళ్ళపల్లెలో రూ.21లక్షలు నిర్మించిన సిసిరోడ్డు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగళ్ళు పంచాయితీ ఎన్ఆర్ఈజిఎస్ రూ. 80లక్షలతో నిర్మించిన సచివాలయం,రైతు సేవాకేంద్రం, ప్రహరిగోడలు ప్రారంభిస్తారని మిట్స్ కళాశాల వద్ద రూ.10లక్షలతో వేసిన సిసిరోడ్డును ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని రాష్ట్రమంత్రులు మండలంలో నిర్వహిస్తారని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ వైజి.సురేంద్రయాదవ్ పిలుపునిచ్చారు.

## ఓబులవారిపల్లెలో అలుముకున్న విషాద చాయిలు

### రెండు నెలల్లో వివాహం జరగాల్సిన..కాబోయే నవ దంపతులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం...

### మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు ఆర్తనాదాలు .. వారిని ఓదార్చడం ఎవరి తరం కాకుండా పోయింది...

ఓబులవారిపల్లి జూలై 13 ప్రభాతవార్త

చిన్ననాటి నుంచి వరుసకు బావ మరదలు అయినప్పటికీ. వీరి ఇరువురు స్నేహపూరితంగా ఒకరినొకరు ఇష్టపడి ఒకటి గా పెరిగారు. నిశ్చితార్థం అయ్యింది కలిసి 7 అడుగుల వేయాల్సిన నవ దంపతులు మృత్యువాత పడ్డారు వివరాల్లోకి వెళితే. ఓబులవారిపల్లి మండలం ఓబులవారిపల్లి పట్టణానికి చెందిన వనమాల సాయికృష్ణ అనిత ఇరువురు చిన్ననాటి నుంచి ఒకరికొకరు ఇష్టపడి పెరిగారు వరుసకు బావ.మరుదులు కావడంతో పెద్దలు కూడా ఒప్పుకొని పెళ్లి చేసేందుకు అంగీకరించారు ఇటీవల రైల్వే కోడూరులో కార్పొరేట్ సంస్థలు ఉద్యోగం వచ్చింది అయితే ఆ ఉద్యోగరీత్యా రైల్వే కోడూరు కు వెళ్లి తన మరదలితో ద్విచక్ర వాహనంపై తిరుపతిలో ఉన్న వారి బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా రైల్వే కోడూరు రేణిగుంట మద్ది మార్గంలో ఉన్న మామూలు వద్ద గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మృతులు అక్కడకు అక్కడే సాయి కృష్ణ కాబోయే భార్య అనిత ఇరువురు మృతిచెందగా రోడ్డులో వెళుతున్న తోటి ప్రయాణికులు గమనించి పోలీసులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదం తీరును పరిశీలించి కేసు నమోదు చేసి సేవపరచు కోసం శవాలను కోడూరుకి తరలించినట్లు పోలీసులు తెలిపారు ఓబులవారిపల్లెలో విషాద సాయిలు అమ్ముకున్నాయి తెలిసిన ప్రతి ఒక్కరు కంటతడి పెట్టుకొని పెళ్లి కాబోయే అవధంపతులు తెలియని వారు కలిసి నిండు నూరేళ్ల బ్రతకాల్సిన వారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఓబులవారిపల్లి ప్రజలు బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు మృతి చెందిన వారి కుటుంబానికి దళిత నాయకులు మండల నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అటు ప్రయాణికులు నియోజకవర్గ ప్రజలు అధికారులను. కోరుతున్నారు





# ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నాం

పులివెందుల,జూలై13,ప్రభాత వార్త:

కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం అని పులివెందుల నియోజక వర్గ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందుల మున్సిపాలిటీలోని ఇస్లాంపురం ఓల్డ్ కరెంట్ ఆఫీస్ వెనుక వైపు ప్రాంతంలో పార్టీ శ్రేణులతో కలిసి బీటెక్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి బూతు ఇన్చార్జిలతో మై టి డి పి యాప్ లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఖాతాల్లో ఒక్కో విద్యార్థికి 13000 రూపాయలు జమ చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం,తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు ఇవ్వడం జరుగుతోంది అన్నారు. ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని, మాట ఇచ్చినట్టు యువతకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించింది అని త్వరలో నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. త్వరలోనే పులివెందుల పట్టణ, నియోజకవర్గం లో నిలిచి పోయిన అభివృద్ధి పనులను ముందుగా పూర్తి చేస్తామన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రహంతుల్లా, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైలులో నుంచి పడి వృద్ధుడికి గాయాలు

**మదనపల్లె క్రైమ్, జూలై 13 ప్రభాతవార్త.**

రైలులో నుంచి పడి ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డ ఘటన ఆదివారం ఉదయం కురబల కోటలో రైల్వే స్టేషన్లో చోటు చేసుకుంది. కదిరి రైల్వే పోలీసుల కథనం మేరకు యువరాజ్ ఇలా ఉన్నాయి. బాగేపల్లికి చెందిన కదిరప్ప (65) రెండు రోజుల క్రితం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాడు. దర్శనం అనంతరం శనివారం రాత్రి స్వగ్రామానికి వెళ్లేందుకు తిరుపతి రైల్వే స్టేషన్ కు వెళ్లాడు. అక్కడ గుంతకల్లుకి వెళ్లే రైలులో ములకలచెరువుకు టికెట్ తీసుకొని రైల్లో వస్తుండగా మార్గమధ్యంలోని కురబలకోట స్టేషన్ వద్ద ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతన్ని కురబలకోట 108 వాహనంలో జిల్లా అస్పత్రికి తరలించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**మదనపల్లి క్రైమ్ జూలై 13 ప్రభాతవార్త.**



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి రూరల్ మండలం సిటిఎం పడమర వేదిక చెందిన రాజప్ప (62) కూలి పను లు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబ సమస్యలతో రాజప్ప, భార్య రాజమ్మ లు ఘర్షణ పడ్డారు. దీంతో మనస్థాపన చెందిన రాజప్ప ముష్టి చెక్క తిని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స కొనసాగిస్తుండగా రాజప్ప మృతి చెందాడు. మదనపల్లి తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిగ్రీ కళాశాలలో నోటిఫికేషన్ ఇవ్వడంలో జాప్యమేల

**ఎడ్యుకేషన్ జూలై 13 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం కాకపోవడంతో ఇప్పటికే విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు ఆరోపించారు ఇంటర్మీడియట్ విద్య సంవత్సరం మొదలై 2 నెలలు గడువు దాటిన ఇంత వరకు అడ్మిషన్ జరగడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అడ్మిషన్ లు జరపాలని రాయచోటి పట్టణం లోని స్థానిక మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందజేశారు 2025,26 విద్యా సంవత్సరం మొదలై దాదాపు రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వకుండా విద్యార్థులను చదువుకు దూరం చేసే పరిస్థితి ఉందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక విద్య వైపు మగ్గు చూపిస్తూ ఉండడంతో డిగ్రీ విద్యకు ఆదరణ తగ్గుతుందని ని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపైన ప్రభుత్వం డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ లేదా ఆఫ్ లైనా అనే విషయంలో సందిగ్ధంలో ఎలా అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పష్టమైన విధానాలతో డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విజయ్ నాయకులు ప్రవీణ్, కిషోర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి

**ఎడ్యుకేషన్ జులై 13 ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా 2019 నుండి ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ రుణాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పరిశ్రమకవేత్తలను ఆదుకోవాలని అఖిలభారత ఫార్వర్డ్ క్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జయవర్ధన్ మాట్లాడుతూ 2019 నుండి అనేకమంది ఎస్సీ ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చి అనేక రంగాలలో వ్యాపారాలు కొనసాగిస్తూ సబ్సిడీ వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు మారినా కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాదాపు 1000 కోట్ల రూపాయలు ఎంఎస్ఎం ఈ లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు మంజూరు కావాలని, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని వారు వాపోయారు. వడ్డీలకు డబ్బులు తెచ్చి పెట్టుబడి పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదుగుదమనుకున్నా వారికి చివరికి ఆత్మహత్యలు చేసుకోవడమే తప్ప ఇంకోటి కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ సబ్సిడీ రుణాలను విడుదల చేసి పారిశ్రామికవేత్తలను ఆదుకోవాలని లేకుంటే ఆందోళనకు శ్రీకారం చెబుతామని వారికి సందర్భంగా హెచ్చరించారు. ఆదివారం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జిఓస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



**మైదుకూరు, జులై 13, ప్రభాతవార్త:**

మైదుకూరు తాలూకా ఏపీయన్ జీజీఓ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఏపియన్జి జీఓ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా రాజశేఖర్, అబ్జర్వర్గా జిల్లా కార్యదర్శి డి రవికుమార్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలుకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షలు బి.శ్రీనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షలు వై.ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. కడప జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అధ్యక్షులుగా గజ్జల చంద్రమోళి, కార్యదర్శిగా మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబు,సహ అధ్యక్షలు ఆర్జున్, ఉపాధ్యక్షులుగా పెంచల్ రెడ్డి,రాజన్న, గురు ప్రసాద్,మేరీ సువర్ణ సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ వి.సుధ,పద్మావతీ, మునేయ్య, పి.వి.రామగుప్త, తులసమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ టీంలో ప్రతీ ఒక్కరూ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని, ఉద్యోగులు ఎదుర్కొనే ప్రతి సమస్యను తనదిగా భావించి వారికి న్యాయం చేయాలని ఆయన ఎన్నికైన సభ్యులను కోరారు జిల్లా అధ్యక్షలు బి.శ్రీనివాసులు.రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్,జిల్లా కార్యదర్శి డి.రవి కుమార్, జిల్లా సహ అధ్యక్షలు తిమ్మా రెడ్డి, జిల్లా కోశాధికారి నిత్య పూజయ్య పద్మనాభామ్, సదా శివయ్య ఎన్నికైన సభ్యులకు తెలిజేశారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## టిడి జనార్దన్ను స్వాగతించి సత్కరించిన శరత్ కుమార్ రాజు

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

ఎమ్మెల్సీ టి. డి. జనార్ధన్ ను శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత శరత్ కుమార్ రాజు ఆదివారం దుశాలువతో సత్కరించారు. ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని దర్శించుకొని వస్తున్న టీడీ జనార్ధన్ కు రాజంపేటలో శరత్ కుమార్ రాజు నేతృత్వంలో ఘనంగా స్వాగతం లభించింది. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజు రాజంపేట నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధ్యక్షుడు సమర్థి జగన్మోహన్ రాజు, చేజెల్లా కాంప్లెక్స్ అధినేత సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే రాయితీకి కార్డుల ఉద్యమం

### రాష్ట్ర అధ్యక్షులు మునిగోపాలక్రిష్ణ



సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :**

సీనియర్ సిటిజన్స్ కు రైల్వే రాయితీకి సంబంధించి కార్డుల ఉద్యమం చేపట్టనున్నట్లు సీనియర్ సిటిజన్ రాష్ట్ర అధ్యక్షులు మునిగోపాలక్రిష్ణ తెలిపారు. ఆదివారం జిఆర్టి హైస్కూల్ నందు రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ జాతీయస్థాయిలో రాయితీ కోసం ప్రధానమంత్రి మోడీకి పోస్టుకార్డ ద్వారా రాయితీని పునరుద్దరించమని ఉద్యమించనున్నట్లు తెలిపారు. రాజంపేట ఎంపి ద్వారా కూడా పార్లమెంట్లో మాట్లాడాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. అనంతరం అవార్డు గ్రహిత గొల్లపూడి తిరుపతిరావును సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య, కార్యదర్శి కరుణాకర్, ట్రెజరర్ ఉస్మాన్సాహెబ్, ఉపాధ్యక్షులు జగన్మోహన్, సలహాదారుడు తిరుపతయ్య, సరస్వతమ్మ, టిఎస్ఎ.క్రిష్ణమూర్తి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి సాధనకు వాల్మీకులు ఏకం కావాలి



వాల్మీకి సమావేశంలో సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :**

ఎస్టి సాధనకు వాల్మీకులు ఏకం కావాలంటూ వాల్మీకి ధర్మసమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు పిలుపునిచ్చారు. ఆదివారం వాల్మీకి నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఏళ్ళ తరబడి వివిధ రాజకీయ పార్టీలు వాల్మీకులను వాడుకొని ఓటుబ్యాంకుతో అధికారంలోకి వచ్చి ఆ తరువాత వాల్మీకులను నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా వాల్మీక బోయలు ఏకతాటిపై నిలబడి వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చేవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వాల్మీకులకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, సంక్షేమ పథకాలు వర్తించేలా ఉద్యమాలు చేయాలన్నారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**కురబలకోట, జులై 13 ప్రభాతవార్త :**

రాష్ట్ర మంత్రులు మండిపల్లి రామ్ప్రసాద్ రెడ్డి, బిసి జనార్ధన్రెడ్డిలు సోమవారం కురబలకోట మండల పర్యటనను విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటరీ టిడిపి కార్యదర్శి పూసా మోహన్రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాథ్రెడ్డి, పార్లమెంటరీకార్యదర్శి షేక్ అయూబ్ బాషాలు పిలుపునిచ్చారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మంత్రులు మండలంలో వివిధ ప్రారంబోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాల్లో కూడా మంత్రులు పాల్గొంటారని తెలిపారు. విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను పిలుపునిచ్చారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



**గాలివీడు, జులై 13(ప్రభాతవార్త):**

కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని సర్పంచ్ పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బోరెడ్డిగారిపల్లె, పూలికుంట పంచాయతీలలోని 222, 223 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏడాది సుపరిపాలన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అయినా మూడు ఉచిత సిలిండర్ గ్యాస్ పంపిణీ, తల్లికి వందనం, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు తదితర పథకాలు అమలు తీరు తెలియజేయడంతో పాటు తొందరలో రైతులకు అందజేయనున్న అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహమ్మద్రఫీ, టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, యువ గళం సభ్యులు సాయిప్రసాద్రెడ్డి, బూత్ కన్వీనర్లు శివశంకర్, వెంకటరమణ, డీలర్ టోపీవలిసాహెబ్, ఎఫ్ఏలు వీరాంజనేయులు, మహేశ్వరరెడ్డి, నాయకులు ఇస్మాయిల్ వెంకటరమణ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇగ్నైట్ ప్యానెల్ ఘనవిజయం.

**బద్వేల్ అర్బన్ జూలై 13 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలోని సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ నందు శనివారం జరిగిన పాస్ట్రేట్ కమిటీ ఎన్నికలలో ఇగ్నైట్ ప్యానెల్ ఘన విజయాన్ని సాధించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికలలో జనరల్ విభాగం నుండి ఇమ్మరాజు విలియం బెనహర్, నాగ దాసరి చెన్నరాయుడు, పెద్దిటి రవి సుధాకర్ బాబు, అల్లూరి సుధాకర్, స్త్రీల విభాగం నుండి అంగా మేరి జయశీల, యూత్ విభాగం నుండి తంబకూరి రాజా లారెన్స్ గెలుపొందారు. ఈ ఎన్నికలలో ఒకే ప్యానల్ నుండి 6 మంది ఎన్నిక కావడం విశేషం. 320 ఓటర్లు ఉన్న ఈ ఎన్నికలలో 312 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ ఎన్నికలలో ఇప్పటివరకు పాలకమండలిలో కొనసాగిన గొడ్డిటి ఎడ్వర్డ్, మూరతోటి సునీల్ కుమార్, కె.ప్రేమ్ స్వరాజ్, ఎస్.దేవానందం, ఎన్.జ్యోతి, మహిళా విభాగం నుండి పోటీ చేసిన జి.ఆర్.జానకమ్మ లు ఓటమి పాలయ్యారు. ఇటీవలే జరిగిన స్త్రీల మైత్రి ఎన్నికలలో సైతం ప్రస్తుతం గెలుపొందిన ప్యానల్ కు చెందిన వీరదాసరి వసుంధర పాల్ గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారపక్షంలో కొనసాగిన పాస్ట్రేట్ కమిటీ వారు ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే ఆలోచనతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, 25 కు పైగా దొంగ ఓట్లను నమోదు చేయించారని, అయినప్పటికీ వీటన్నిటిని అధిగమించి సంఘ సభ్యులు ఓట్ల ద్వారా తమ ప్యానల్ ను ఆదరించారన్నారు. తమ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే మూడేళ్ల కాలంలో సంఘ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. ఎన్నికల అధికారిగా బద్వేలు సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ డీనరీ చైర్మన్ రెవ.వేల్పుల ప్రసాద్ బాబు వ్యవహరించగా, పరిశీలకులుగా దక్షిణ ఇండియా సంఘం నంద్యాల అధ్యక్ష ఖండ వైస్ ప్రెసిడెంట్ రెవ.పి.ఎ.వరప్రసాద్, ఎన్నికల అధికారులుగా సి.హెచ్.రవికుమార్, పి.అనిల్ పాల్ చక్రవర్తి, ప్రెస్బిటర్ రెవ.జి.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బద్వేల్ పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఎం.సత్యనారాయణ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## వైసిపి మహిళా ప్రజా ప్రతినిధిపై దాడి దారుణం

**ప్రొద్దుటూరు, జులై 13, ప్రభాతవార్త**



కృష్ణా జిల్లాకు చెందిన జడ్పీ చైర్పర్సన్ బీసీ మహిళా ప్రజా ప్రతినిధి ఉప్పాల హారిక పై టిడిపి, జనసేన నాయకులు దాడి దారుణమని దాడి చేసిన వారికి త్వరలో అక్కడే దండన తప్పదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ నుంచి మీడియాకు వీడియో సందేశం పంపారు. కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళ హారికపై తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించారని, జగన్ మంచితనం వలనే తమకు ఈ దుస్థితి దాపురించిందని, కావున వైసీపీ నాయకులపై దాడులు ఆపేందుకు జగన్ ఒక నిర్ణయం తీసుకొని డీజీపీ ని కలవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఏ ప్రయోజనం చేకూర్చక కేవలం వైసీపీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు అవమానాలు మహిళలపై దాడులకు దిగడం అని ఆయన విమర్శించారు. జడ్పీ చైర్మన్ హారికకు అవమానం జరిగిన చోట అవమానం చేసిన దుండగులను దండన ఉంటుందని హెచ్చరించారు.

## సుపరిపాలన తొలి అడుగు ప్రారంభం



**సిద్దవటం జూలై 13 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో, టక్కోలు గ్రామం మాదిగవాడలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సరం కాలంలో అమలైన అభివృద్ధి, తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 13000 చొప్పున ఇవ్వడం అయినది మహిళల కోసం ఉచిత బస్సు పథకం ద్వారా ఆగస్టు 15 నుండి ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది ఈ పథకం ద్వారా మహిళలు టికెట్ లేకుండా బస్సులోప్రయాణించవచ్చు సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రతి గడప తొక్కుతూ, చంద్రబాబు నాయుడుకు, లోకేష్ బాబుకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు అనిపార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నపరెడ్డి, నెలటూరి సుబ్బమ్మ, వీర రెడ్డి, రాముడు, శంకర, సుబ్బయ్య, నిత్యపూజయ్య, విజయకుమార్, కొండయ్య, సుబ్బయ్య, టక్కోలు ఎస్సి కాలనీ వాసులు, టీడీపీ కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకాశాన్ని అంటుతున్న ఎరువుల ధరలు

**ఎర్రగుంట్ల జులై 13 ప్రభాతవార్త**



ధరలు చూసి ఆందోళనలలో రైతాంగం ఇప్పటి వరకు రైతులకు అందని అన్నదాత సుఖీభవ వైఎస్ఆర్సీపి నాయకుడు, యర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి వ్యవసాయంపై ఆధారపడే రైతాంగంకు రైతుల ధరలు ఆకాశమంటుతున్న తరుణంలో వ్యవసాయం మందకొడిగా సాగే అవకాశం ఉందని, ఎరువుల భారాన్ని తగ్గించాలని వైఎస్ఆర్ సీపీ నాయకుడు ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగుంట్లలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువులు పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఎరువుల బస్తా ను రూ.50 నుంచి రూ.265 వరకు పెంచిందన్నారు. ఫొటోస్ ఎరువులపై రూ.265, 102626 ఎరువులపై రూ.250 పెరిగినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ మొదలైన ఇంతవరకు వర్షాలు పడలేదని, రైతులు లబోదిబో అంటున్నారన్నారు. దీనికి తోడు ఎరువుల ధరలు పెంచడం దారుణమన్నారు. డిమాండ్ లేని సమయంలో పెంచడం ఏమిటని రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. అంతేగాక అన్నదాత సుఖీభవ పథకం కింద జమ చేయాల్సిన రైతు భరోసా నిధులు రైతులు ఖాతాల్లో ఇంతవరకు జమ చేయలేదన్నారు. రైతును ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఎలాంటి స్పందన లేదన్నారు. ఇంతవరకు నెరవేర్చలేదని మండిపడ్డారు.

## వైసిపి మహిళా నేత రెచ్చగొట్టే వ్యాఖ్యలతోనే దారి తీసిన ఘర్షణ



**ప్రొద్దుటూరు జూలై 13 ప్రభాతవార్త**

కృష్ణాజిల్లా పరిషత్ చైర్పర్సన్ వైసిపి మహిళా ప్రజా ప్రతినిధి రెచ్చగొట్టే వ్యాఖ్యలతోనే ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసినట్లు బోయ వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు ఆదివారం స్థానిక టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులపై వైసిపి మహిళా ప్రజాప్రతినిధి కారు నిలబెట్టి రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో టిడిపి నాయకులు వైసిపి మహిళా నేతను నిలదీయడంలోనే ఘర్షణకు దారి తీసిందని తెలిపారు. పోలీసులు మహిళా నేతను ఎంత వారిస్తున్నా ఆమె టిడిపి నాయకులపై దుర్భాషలాడడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ఏడాదికాలంగా వైసిపి నాయకులు ఎక్కడికి వెళ్లినా ఘర్షణ వాతావరణం సృష్టించేందుకు ప్రయత్నం చేయడం కుట్రలో భాగమేనన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని వైసిపి నాయకులతో ఫోన్లో మాట్లాడిన మాటలు చూస్తుంటే కులం రంగు పులిమి బీసీలను వాడుకొని రాష్ట్రంలో వివాదాలకు తెరలేపే విధంగా పేర్ని నాని ప్రయత్నించడం కుట్రలో భాగం కాదా అని ప్రశ్నించారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో బీసీలను అణగదొక్కి వారిపై దాడులు హత్యలు చేసిన సంగతి గుర్తు లేదా అని ప్రశ్నించారు. బీసీ నేతలైన రామచంద్రయ్య నందం సుబ్బయ్య లను హత్యలు చేసినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఇలాంటి ఘర్షణలను అడ్డం పెట్టుకొని బీసీలను రెచ్చగొట్టి వైసిపి పబ్బం గడుపు కోవాలనుకోవడం దుర్మార్గమని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో బీసీలకు సరియైన న్యాయం జరగాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. ఇలాంటి ఘర్షణలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

**పులివెందుల,జూలై 13, ప్రభాత వార్త:**

పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన సరితాల రహమత్ వయస్సు (24) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందింది. గత కొన్ని సంవత్సరముల నుండి కడుపు నొప్పితో బాధపడుతూ ఉండినట్లు ఆ బాధను తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది జూలై 7 వ తేదీన 2025 వ తేదీన రాత్రి 11:40 గంటలకు గడ్డికి వాడే పురుగుల మందును తాగినట్లు చికిత్స కొరకు పులివెందుల లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొంది తిరిగి జూలై 11 వ తేదీ 2025 రాత్రి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదు లోని అపోలో ఆసుపత్రికి తీసుకొని పోయినట్లు 12 వ తేదీ చనిపోయినదని ఆమె భర్త కొమ్మద్ది అల్లా బా షా ఆదివారం అర్బన్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా పులివెందుల పోలీస్ స్టేషన్ ఇన్చార్జి సిఐ హాజీవలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రిబుల్ ఐటీకి ఉషా కిరణ్ పాఠశాల విద్యార్థి ఎంపిక

### కరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి..

**వేంపల్లి: జూలై 13 (ప్రభాత వార్త):**



ఉషా కిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన పూనేటి తేజేష్ ఒంగోలు ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణా రెడ్డి తెలియజేశారు.తేజేష్ పదవ తరగతి లో 593 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలిచాడని ఆయన తెలియజేశారు. తేజేష్ ట్రిబుల్ ఐటీకి ఎంపికైనందుకు కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందము అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

## టిడిపి నాయకులు క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలి

### టిడిపి ఎన్నికల పరిశీలకులు వల్లెపు సోమశేఖర్.

**తంబళ్లపల్లె జూలై 13 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ నియమ నిబంధనలతో పాటు క్రమశిక్షణ పాటించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకులు వల్లెపు సోమశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తంబళ్లపల్లె నియోజకవర్గం పరిధిలో టిడిపి ఎన్నికల కమిటీలు ఇంకా పూర్తి కాలేదని, పార్టీ అనుబంధ కమిటీలు ఎన్నికలు కూడా ఇంకా పూర్తి కాలేదన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు తంబళ్లపల్లె, మొలకలచెరువు, పీటీఎం, బి కొత్తకోట టౌన్, రూరల్, కురబలకోట, పెద్దమండెం మండలాలలో ఇంకా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నట్లు చెప్పారు. పార్టీ నియమ, నిబంధనలు, ఆదేశాలు ప్రకారం క్రమశిక్షణతో ఆయా మండలాలకు పార్టీ నియమించిన పార్టీ ఎన్నికల పరిశీలకులు బూత్, గ్రామ, కెఎస్ఎస్, యూనిట్, ఎన్నికల ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇంకా క్లస్టర్, టిడిపి పార్టీ మండల కమిటీలు, అనుబంధ సంఘాలు కమిటీలు ఎన్నికలు పూర్తి కాలేదని కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అందరూ క్రమశిక్షణతో నూతన కమిటీల ఎన్నికలకు సహకరించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో కోరారు.

## తల సేమియాతో బాధపడుతున్న బాలుడికి ఆర్థిక సహాయం



**మదనపల్లి క్రైమ్, జూలై 13 ప్రభాతవార్త.**

తల సేమియా వ్యాధి తో బాధ పడుతున్న చరణ్ తేజ కుటుంబానికి మదనపల్లి వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ ఆర్థిక సాయం చేశారు. అదివారం చరణ్ తేజ కుటుంబాన్ని కలిసి రు. 10 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి పట్టణం నీరుగుట్టువారిపల్లి రామిరెడ్డి లే ఔట్ కి చెందిన హరి బాబు, గీతాంజలి ల కుమారుడు చరణ్ తేజ (12) తలసేమియా వ్యాధి తో బాధ పడుతున్నారని తనకు తెలియడంతో ఆ కుటుంబాన్ని కలవడం జరిగింది అన్నారు. బాలుడి తల్లితండ్రులు ఇబ్బందులను గమనించి, తమ వంతు బాధ్యతగా పది వేల రూపాయిలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయటం జరిగింది అన్నారు. మరి కొందరు దాతలు ముందుకు వచ్చి వారికి అండగా నిలవాలని కోరారు. విద్యార్థికి ఆర్థిక సాయం చేసిన శివశంకర్ ను పలువురు అభినందించారు.

## ఫుట్ పాతులను ఆక్రమిస్తే కఠిన చర్యలు



**యర్రగుంట్ల జులై 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో ఆదివారం ఎర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ బాబు ఫుట్ పాతులపై చిరు వ్యాపారులు తోపుడు బండ్ల వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్ పాతులు మనకు రక్ష అని వీటిలో నడవడం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగవని,. రోడ్డు ఇరువైపులా ఉన్న ఫుడ్ పాత్రను ఆక్రమించిన దుకాణదారులు, చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. పరిశీలించి దుకాణదారులు రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించారు.

## ఉద్యోగం ఒకచోట విధులు మరోచోట

**సంబేపల్లి జూలై 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ ల్యాబ్ టెక్నీషియన్గా కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా సుమారు కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. మ్యూచువల్ (పరస్పర బదిలీ) పద్ధతి ద్వారా గత కొన్ని సంవత్సరాల క్రితం కడప నగరంలోని అక్కాయ పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు వెళ్లడం జరిగింది కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా అక్కడ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న వ్యక్తి సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మ్యూచువల్ పద్ధతి ద్వారా వచ్చారు. అయితే 2024 ఏప్రిల్ ఒకటవ తేదీన మహిళ ల్యాబ్ టెక్నీషియన్ విజయ రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ గా నియమితులయింది ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి నియామక పత్రాన్ని కూడా అందుకుంది కానీ రెగ్యులర్ అయ్యాక ఆమె సంబేపల్లి మండలంలోని ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించాల్సి ఉంది ఒక రెగ్యులర్ ఉద్యోగి మరో కాంటాక్ట్ పద్ధతి ఉద్యోగికి మ్యూచువల్ పద్ధతి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వర్తించదు దీంతో ఆమె తప్పనిసరిగా సంబేపల్లి ఆరోగ్య కేంద్రానికి రావాల్సి ఉంది అయినప్పటికీ గతంలో మ్యూచువల్ ద్వారా వచ్చిన సంబేపల్లి ఆరోగ్య కేంద్రంలోనే విధులు నిర్వహిస్తుండగా మాత్రం కడపలోనే ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా దేరంగుల ప్రశాంత్ కుమార్

**పులివెందుల,జూలై 13, ప్రభాత వార్త:**

కడప జిల్లా రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్పీఎస్)అధ్యక్షుడిగా దేరంగుల ప్రశాంత్ కుమార్ ను ఆర్పీఎస్ వ్యవస్థాపకులు పోతుల నాగరాజు నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని ప్రశాంత్ కు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వ్యవస్థాపకులు నాగరాజులు అహదివరం అందచేశారు. జిల్లా అధ్యక్షుడు గా నియంచిబడ్డ ప్రశాంత్ మాట్లాడుతూ కడప జిల్లా లో రిజర్వేషన్ వర్గాల ఐక్యత కు, అభివృద్ధికి, వారి హక్కుల సాధన కోసం చట్ట సభ లలో బీసీల రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేస్తాను అని కడప జిల్లాలో సామజిక న్యాయం కోసం బహుజన ప్రజలను ఐక్యం చేస్తాను అని తెలుపుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గ స్థాయి లో కమీటి లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత్ కి నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

# వివాదాలకు కేరాఫ్ వన్ టౌన్ సిఐ

**ఓ ఇంటి వివాదంలో తల దూర్చి బాధితులను చితకబాది**
**మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మనుషులమని ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేసి**
**మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన బాధితురాలు**
**పొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో అవుట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు**
**వన్ టౌన్ సిఐ సపోర్టు తీసుకుని మాపై దాడి చేస్తున్నారని బాధితుల కన్నీటి పర్యంతం**
**కర్నూలు రేంజ్ డిఐజి చెప్పిన బాధితులకు న్యాయం చేయని వన్టౌన్ సీఐ**
**అమరావతి ఎలక్ట్రికల్ యజమాని అమరావతి వేణుగోపాలే ఇదంతా చేస్తున్నారంటున్న బాధితులు**



ప్రొద్దుటూరు క్రైమ్, జులై 13, ప్రభాతవార్త :
ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ రామకృష్ణారెడ్డి మరో స్థల వివాదంలో తలదుర్చి బాధితులను చితక బాదడం, పులివెందుల మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మనుషులమని చెప్పి ఇంటిపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన సంఘటన నేపథ్యంలో బాధితులు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అవుట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వన్టౌన్ సిఐ కేసు నమోదు చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... వివరాల్లోకి వెళితే ప్రొద్దుటూరు పట్టణం మిట్టమడి 9వ వీధి ప్రమీలాదేవి , ఆమె భర్త ఎద్దుల మల్లికార్జునుడు నివాసం ఉంటున్నారు... కొన్నేళ్ళ కిందట సందీప్ రెడ్డి అనే వ్యక్తి వీరిని నమ్మించి అతని అవసరాల కోసం వీరి ఆస్తిని ముగ్గురికి తనకా పెట్టించి దాదాపు 23 లక్షల రూపాయలు డబ్బు తీసుకొని పరారై వెళ్లిపోయాడు... ఆ డబ్బును ప్రమీలాదేవి వారి భర్త కడతామని తనక పెట్టిన వారి చుట్టూ తిరుగుతున్న అందులో ఇద్దరు వ్యక్తులు వారు ఇచ్చిన డబ్బులు వెనక్కి తీసుకొని ప్రొద్దుటూరు పట్టణం గాంధీ రోడ్డు లోని విజయ్ కుమార్ సర్కిల్ మొదట్లో అమరావతి ఎలక్ట్రికల్ షాప్ నిర్వహిస్తున్న అమరావతి వేణుగోపాల్ కు పూర్తిస్థాయిలో అప్పగించారు. అయితే అమరావతి వేణుగోపాల్ ప్రమీలాదేవి వారి భర్త డబ్బు కడతామని ప్రాధేయపడుతున్న వినకుండా కోర్టులో వేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు... మేము సందీప్ రెడ్డి అనే వ్యక్తిని నమ్మి మోసపోయామన్న విషయం అందరికీ తెలిసినా కూడా అమరావతి వేణుగోపాల్ తమను వేధింపులకు గురి చేస్తూ ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ రామకృష్ణారెడ్డి ద్వారా మా భర్త , మా మరిదిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు పిలిపించి కొట్టించారని వాపోయారు... సంవత్సరం నుంచి మంగళగిరి టిడిపి కార్యాలయానికి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని , మాకు ఇల్లు లేకుండా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ రేంజ్ డీఐజీ ని కూడా వేడుకున్నామని చెప్పారు. కర్నూల్ రేంజ్ డీఐజీ కూడా ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ కి ఫోన్ చేసి చెప్పారని బాధితుల తరఫున నిలబడి వారిని మోసం చేసి వెళ్లిపోయిన సందీప్ రెడ్డి ద్వారా డబ్బు తీసుకున్న వారికి డబ్బు కట్టించాలని చెప్పారని అయినా వన్ టౌన్ సీఐ మా పైనే దాడికి దిగుతున్నారని వాపోయారు. అమరావతి వేణుగోపాల్

బీటెక్ రవిని వారి చిన్నాయనను కలిసి ఇంటికి వచ్చి నివాసం ఉంటున్నాం ఈ విషయమై తాము పులివెందల మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని కలిసి విన్నపించామని, వారి చిన్నాయనను కూడా కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశామని మీ ఇంటిలో మీరు ఉండండి మీ వద్దకు మా మనసులు ఎవరు రారు వచ్చిన వారు కూడా మాకు సంబంధం లేదు అని చెప్పడంతో తాము వెళ్లి ఇంట్లో ఉంటున్నామని బాధితురాలు ప్రమీలాదేవి చెప్పింది. అయితే 11వ తేదీ అమరావతి వేణుగోపాల్ కారులో సింహాద్రి పురానికి చెందిన జాకీర్ , ఇదాయతులను , మరికొందరిని మా ఇంటి పైకి తీసుకొచ్చి అతను కారులో ఉండి మా ఇంట్లోని అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేసి మాపై మా కుమారునిపై దాడి చేసి వెళ్ళారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం పోలీసులకు చెప్పామని పోలీసులు మా ఇంటి వద్దకు వచ్చి ఫోటోలు వీడియోలు తీసుకొని వెళ్లారని అయితే దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. 12వ తేదీ మా భర్త ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న సచివాలయం వద్ద ఉండగా సింహాద్రి పురానికి చెందిన బీటెక్ రవి మనుషులు కారులో వచ్చి దాడి చేశారని ఆ విషయాన్ని కూడా వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని అయినా వన్ టౌన్ సిఐ కేసు నమోదు చేయకపోవడంతో మనస్థాపానికి గురైన సదరు బాధితురాలు విషద్రావనం త్రాగడంతో వారి కుటుంబ సభ్యులు ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై జిల్లా ఆస్పత్రిలోని అవుట్ పోస్ట్ పోలీసులకు శనివారం రాత్రి ఫిర్యాదు చేశారు. వన్ టౌన్ సిఐ రామకృష్ణ వివరణ కోరగా ఈ కేసుకు నాకు ఎటువంటి సంబంధం లేదు . ఇది 2014లో అమ్మిన ఇల్లు కోర్టులో కూడా నడుస్తోంది ఏదో భయపెట్టాలని చూస్తున్నారు తప్ప వారు చెప్పిన దాంట్లో వాస్తవం లేదు 2014లో పూర్తిగా రిజిస్టర్ అయిపోయింది అన్నారు

## బిసి కాలనీ లోని దుర్గలమ్మ వారికి అభిషేకాలు, ద్రౌపతి ధర్మరాజుల కళ్యాణ మహోత్సవం

రామసముద్రం, జులై 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు అనిల్ స్వామి అమ్మ వారి ఆలయంలో ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బెంగళూరు నుండి పలు రకాల పుష్పాలు తెప్పించి అమ్మ వారిని అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం నడివీధు లో ఉన్న గంగ రాళ్ళకు 101బిందెలతో జల స్నానం నిర్వహించడం జరిగింది. వర్షాలు బాగా కురవాలని మహిళలు గంగమ్మకు మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయంలో విద్యుత్ అలంకరణ పచ్చని తోరణాలతో అలంకరించారు. రాత్రి ద్రౌపతి దేవి, ధర్మ రాజులకు కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు .కళ్యానోత్సవం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దుర్గమ్మ దేవిని, ద్రౌపతిదేవి, ధర్మ రాజుల వారిని పుష్ప పల్లకిని పుష్పాలతో అలంకరణ చేసి ఉత్సవ విగ్రహాలను పుష్ప పల్లకి పై పెట్టి ఊరేగింపు చేశారు. అమ్మ వార్లకు మహిళలు పసుపు నీళ్ల చల్లి ఘనంగా స్వాగతం పలికి మంగళ హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామస్థులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు నిర్వహించడం జరిగింది.

## పెన్షన్ పథకంతో
## పేదలకు భరోసానిస్తున్న కూటమి ప్రభుత్వం



కరపత్రాలు తెలియపరుస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు జూలై 13 ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని గుర్రంకొండ మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని లబ్ధిదారులకు అందజేస్తూ భరోసానిస్తూ ఆదుకుంటుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా గుట్టం కొండ,తరిగొండ గ్రామాల్లో ఆయన కూటమి కార్యకర్తలతో కలిసి "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ వాళ్ల సమస్యలను తెలుసుకుంటూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వం లో ఐదేళ్ల కాలంలో వెయ్యి రూపాయలు మాత్రమే విడతలవారీగా పెంచారని, చాలీచాలని పెన్షన్ తో లబ్ధిదారు తీవ్ర ఇబ్బందులు పడే వారిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వృద్ధులు వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు, మంచానికి పరిమితమైన వ్యాధిగ్రస్తులకు 15 వేల రూపాయలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ఎన్నో సవాళ్లను అధిగమించి సంచలనానికి మారుపేరైన సంక్షేమ పథకం "తల్లికి వందనం" ద్వారా ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి పథకం వర్తింప చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే తలమానికంగా నిలిచారని అన్నారు.

# 600 ఎకరాలలో పోరుమామిళ్ల వద్ద సోలార్ ప్లాంట్ : మంత్రి గొట్టిపాటి రవికుమార్

కాశినాయన జులై 13 ప్రభాతవార్త,,
కడప జిల్లా పోరుమామిళ్ల లో 600 ఎకరాలలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు అలాగే బద్వేల్ నియోజకవర్గానికి ఆరు సబ్స్టేషన్ మంజూరు చేస్తా మని కరెంట్ బిల్లులు పెంచబోమని ఆయన అన్నారు విద్యుత్ వినియోగదారులపై చార్జీల బరం ఉండదని స్పష్టం చేశారు బద్వేల్లో ఆదివారం జరిగిన సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కాశినా యన మండలం బాలయ్య పల్లెలో పర్యటి పర్యటన సందర్భంగా ఆయన పలు విషయాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ముదుమాల రమణారెడ్డి సింగ్ మాజీ సింగిల్ విండోమిళ్ళ అధ్యక్షులు కల్లూరు కృష్ణారెడ్డి పోరుమామిళ్ల టిడిపి నాయకులు రమణయ్య సుబ్బయ్య కాశీ నాయన మండల నాయకులు నర్సింహారెడ్డి దుగ్గిరెడ్డి పోల్ రెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :
పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని 10వ వార్డు నిమ్మనపల్లెరోడ్డు బసినికొండ నందు సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డుల్లో నెలకొన్న ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ గాంధీ, తులసీరామక్రిష్ణ, నాయకులు బాబునాయుడు, నవీన్‌చౌదరి, రామ్మూర్తినాయుడు, రాటకొండ మధుబాబు, నాయకులు,



ఇంటింటా కార్యక్రమంలో ఎమ్మెల్యే

కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బసినికొండ వడ్డిపల్లె, ఈశ్వరమ్మ కాలనీ, బుగ్గకాలువ, దొంతివీధి, ప్యారానగర్ నందు సిఎం సహాయనిధి కింద బాధితులకు రూ.27లక్షల చెక్కులను 25మంది అందజేశారు.

## ఉచిత రెండు వారాల సర్టిఫికెట్ కోర్సు

మైదుకూరు, జులై 13 ప్రభాత వార్త:
మైదుకూరు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక అరుదైన అవకాశాన్ని అందిస్తోంది. జూలై 14 నుండి 28 వరకు రెండు వారాల పాటు ఉచితంగా నిర్వహించే "బ్రిడ్జ్ టు బ్రిల్లియన్స్" సర్టిఫికేట్ కోర్సు ద్వారా విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, అనలిటికల్ స్కిల్స్, కంప్యూటర్ ప్రాథమికాలు, మరియు జీవన నైపుణ్యాలలో శిక్షణ పొందవచ్చు. ఈ కోర్సు ప్రత్యేకతలలో భాగంగా,ఆంగ్ల భాషా నైపుణ్యాలపై శిక్షణ, గణితంపై అనలిటికల్ స్కిల్స్ అభివృద్ధి,కంప్యూటర్ ప్రాథమికాలు,జీవన నైపుణ్యాలు (సాఫ్ట్ స్కిల్స్) ద్వారా వ్యక్తిత్వ వికాసం,ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు మెరుగైన ఉద్యోగ అవకాశాలకు తగిన నైపుణ్యాలను పొందగలుగుతారు. కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుంది. కావున మైదుకూరు నియోజకవర్గంలోని ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆసక్తిగల వారు తగిన వివరాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించాలని తెలిపారు.

## ఎఫ్ఈసిసి ట్రోఫీ క్రాస్‌రోడ్డు కైవసం



ట్రోఫీని అందజేస్తున్న బండపల్లి అక్కులప్ప

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :
గత రెండు రోజులుగా జరుగుతున్న ఎఫ్ఈసిసి క్రికెట్ టోర్నమెంటులో సిటిఎంక్రాస్ రోడ్డు టీమ్ ట్రోఫీని కౌవసం చేసుకొని విన్నర్‌గా నిలిచింది. ఇందులో గౌడసానివారిపల్లె జట్టు రన్నర్‌గా నిలిచింది. జర్నలిస్టు యూనియన్ నాయకులు బండపల్లి అక్కులప్ప ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ట్రోఫీని అందజేశారు. సిటిఎం క్రాస్‌రోడ్డు జట్టు 135పరుగులు చేయగా గౌడసానివారిపల్లె జట్టు 107పరుగులు చేసి రన్నర్స్‌గా నిలిచారు. విన్నర్స్‌కు ట్రోఫీని కెప్టన్ అనీల్, రన్నర్స్‌ట్రోఫీని కెప్టెన్‌రెడ్డిలు అందుకొన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన ప్రశాంత్, హర్షలకు మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి హరిబాబు, వినయ్‌కుమార్, శ్రీరాములు, ఈశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## రెసిడెన్సియల్ కింద రిజిష్ట్రేషన్ చేసుకొన్నాం
### భవన యజమాని డాక్టర్ రామానాయుడు వెల్లడి

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :



రెసిడెన్సియల్‌గా మార్చుకొన్న భవనం

మదనపల్లె పట్టణం ఆర్టీసి బస్టాండు సమీపంలోని తిరుపతి రోడ్డులో ఉన్న మదనపల్లె ఆసుపత్రి భవనాన్ని రెసిడెన్సియల్‌గా మార్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నామని భవన యజమాని డాక్టర్ రామానాయుడు తెలిపారు. ఇటీవల ఈ భవనం విషయమై కథనం వచ్చిందని కమర్షియల్ భవనాన్ని రెసిడెన్సియల్‌గా మదనపల్లె రిజిష్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇందులో ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని వెలుగులోకి తెచ్చారు. ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ, వాల్యుయేషన్ ప్రకారమే కట్టామని డాక్టర్ రామానాయుడు తెలిపారు. ఈ భవనాన్ని సుమారు 20ఏళ్ళ క్రితం నిర్మించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రముఖ డాక్టర్లు మృతి చెందడంతో ఈ భవనం ఖాళీగా ఉండడంతో ఎలాంటి ఆదాయం రాకపోయిందని తెలిపారు. కమర్షియల్‌గా ఉన్న భవనానికి మున్సిపల్ ట్యాక్స్ చెల్లించలేక పోవడంతో కమర్షియల్‌గా ఉన్న భవనాన్ని రెసిడెన్సియల్‌గా మార్చాలని మున్సిపల్ అధికారులను కోరగా వారు పూర్తి విచారణచేసి రెసిడెన్సియల్‌గా మార్చారని తెలిపారు. గత 8నెలల క్రితమే సబ్‌రిజిష్టర్ గురుమూర్తి అన్ని రికార్డులు పరిశీలించి రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అయితే రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాప్‌డ్యూటీ రిజిస్ట్రేషన్ శాఖకు ఎంత ఫీజు చెల్లించాలో అంత డబ్బులు కట్టిన తరువాతే రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని సబ్‌జిరిష్టర్ గురుమూర్తి తెలిపారు.

# విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసింది





బద్వేలు, జులై 13, ప్రభాతవార్త
భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆదివారం బద్వేలు లోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి రితేష్ రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖ పై వైసీపీ ప్రభుత్వం రూ. 1.30 లక్షల కోట్లకు పైగా భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సోలార్ ఎనర్జీకి 7 వేల మెగావాట్లను ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే గత ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుందని, రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీకి అనువైన ప్రదేశమని తెలిపారు. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ మేరకు స్పష్టం చేశారు. సీమలో పెట్టుబడులు రావడం కారణంగా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

**విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష**
బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కడప జిల్లాలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనుల్లో పురోగతిపై అధికారులతో చర్చించారు. అలాగే జిల్లాలో సబ్‌స్టేషన్ల నిర్మాణం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో లోఓల్టేజీ సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పగటిపూటనే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని స్పష్టం చేశారు. గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి గొట్టిపాటి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి**
బద్వేల్ నియోజకవర్గంలోని బాలాయపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, ఇప్పటికే దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుర్తు చేశారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తల్లికి వందనం పథకం కోసం ఒక్కరోజే ప్రజల ఖాతాల్లో సుమారు రూ. 10 వేల కోట్లు జమ చేశామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకాన్ని అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ. 20 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## వైభవంగా గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి ఊరేగింపు

పీలేరు జూలై 13 ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని కలికిరిలో గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి జాతర ఆదివారం ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి బ్రహ్మరథంపై ఊరేగించారు ఈ బ్రహ్మరథం లాగడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కలు తీర్చుకున్నారు ఆలయ ధర్మకర్త రెడ్డి వారి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ధీలు బోనాలు సమర్పించారు. ఎల్లమ్మ తల్లి జాతరలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కలికిరి పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు అలాగే పీలేరు డిపో ఆర్టీసీ వారు జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.



## అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు..

కడప కార్పొరేషన్ జూలై 13 ప్రభాతవార్త:
కడప శిల్పారామంలో సాంస్కృతిక కళా వేదిక పైన డ్రీమ్ మీడియా సుజాత వారి బృందం వారు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను అల్లరించినాయి. గోదారి గట్టుమీద రామచిలకవే , రాను రాను బొంబాయికి, హిందీ హిందీ సాంగ్ లతో ప్రేక్షకులను అల్లరించారు. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణప్రసాద్ పర్యవేక్షించారు.




## కుందూ నదిలో 4450క్యూసెక్కుల ప్రవాహం

దువ్వూరు, జూలై 13, ప్రభాతవార్త:
కడప జిల్లాకు ప్రధానమైన కేసీ కాలువకు నీరు వదిలే రాజోలి వద్ద కుందూ నదిలో ఆదివారం సుమారు 4450 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు కేసీ అధికారులు తెలిపారు. కుందూ నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో సోమవారం కడప జిల్లాకు ప్రధాన నీటి వనరు అయిన చాపాడు, మైదుకూరు కేసీ కాలువలకు నీరు వదిలేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ముందుగా ప్రొద్దుటూరుకు చెందిన ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా నీరు విడుదల చేస్తారని, అలాగే సాయంత్రం 4గంటలకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మైదుకూరు కేసీ కాలువకు నీరు వదిలేందుకు సిద్ధంగా ఉన్నట్లు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ కోనేటి హరినాథ్ తెలిపారు. కేసీ కాలువకు అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న మరమ్మత్తు పనులు కూడ పూర్తి అయ్యాయన్నారు. 11కమాన్ల వద్ద గత ఏడాది పడిపోయిన గోడలను ఈ ఏడాది సిమెంట్ కాంక్రీట్‌తో పూర్తి చేశారు. ఏదిఏమైనా కేసీ కాలువకు ఈ ఏడాది సుమారు 20రోజులు ముందుగా నీరు వస్తుండటంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. కర్ణాటకలో కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం ప్రాజెక్టు నిండిపోవడంతో ఆ నీటిని పోతిరెడ్డి పాడు ద్వారా రాయలసీమ జిల్లాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం రాజోలి ద్వారా కేసీ కాలువకు నీరు విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కేసీ అధికారులు తెలిపారు.

